స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 178 :: హైదరాబాద్, శుక్రవారము 7 - 7 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101456

ఎన్నడూ లేనంత ఎక్కువగా చేపలఉత్పత్తి

న్యూఢిల్లీ, జూలై 6

భారత దేశంలో 1960 లో యిదివరకెన్నడూ లేనంత ఎక్కువగా చేపలు ఉత్పత్తి అయ్యాయి. సముద్రములో అయితేనేం. దేశంలోని నదులూ, చెరువులలో అయితేనేం. మొత్తం పట్టిన చేపలు 14 లక్షల టన్నులకంటె ఎక్కువ. అదే ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరానికి పెట్టుకున్న లక్ష్యం.

1960లో చేపలవేటలో చెప్పుకోతగిన విశేషమేమిటంటే. సార్డీన్, మెకరెల్ చేపలుఎక్కువగా దొరకడం, మరపడవలూ. నైలాన్ వలలూ ప్రవేశపెట్టటం చేపల అధికోత్పత్తికి దోహదంచేసింది.

జులై15 తర్వాత కాంగో పార్లమెంటుసమావేశం

ప్రెసిడెంటుకసావుబు ఉద్దేశ్యం

లియోపాల్డువిల్లి, జూలై 6

జులై 15 తర్వాత కాంగో పార్లమెంటు సమావేశమవాలని ప్రెసిడెంటు కసావుబు ఒక ఉద్దేశ్యం జారీ చేశాడు.

ఐతే కాంగో పార్లమెంటుయొక్క ఉభయసభలు ఖచ్చితంగా ఏ తేదీన సమావేశమవవలసినదీ వాని అధ్యక్షులే నిర్ణయించాలని కసావుబు సూచించాడు.

విదేశీసైన్యాల ఉపసంహరణను కోరేందుకు కువైత్ షరతులు

తాటి ప్రమాణం లోతునీటి మునిగిన కేరళ భూభాగాలు

సహాయతా కార్యక్రమాల క్రింద రెండుకోట్ల రూపాయలు కేంద్రం భరించగలదట

మూడు దక్షిణ రాష్ట్రాల్లో మరో 34 గురి మృతి

త్రివేంద్రం, జూలై 6

వర్తమాన సంవత్సరపు బడ్జెటులో కేటాయించిన 8 లక్షలు కాక మరో 2 లక్షల రూపాయలను వరదబాధితుల సహాయార్థం కేరళ ప్రభుత్వం మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వంనుండి కూడా ఆర్థిక సహాయాన్ని కేరళప్రభుత్వం ఆశిస్తున్నది. నాల్గు కోట్లమేరకు జరిగే సహాయతా కార్యక్రమాల ఖర్చులో సగం కేంద్రం భరిస్తుందని కేంద్ర ఉపమంత్రి శ్రీథామస్ ప్రకటించారు. కేరళ, మద్రాసు, మైసూర్లనుండి నేడు మరో 34 గురు చనిపోయినట్లు వార్తలందాయి కూడా.

కేరళ ప్రజల అవసరాలకుగాను తగినంత బియ్యాన్ని కేంద్రం అందజేయగలదని కేంద్రాహారశాఖ ఉపమంత్రి ఎ ఎం, థామస్ నేడు ఇక్కడ ప్రకటించారు. వరదబాధితులకు మామూలుగా లభించే వారపు బియ్యము కోటాకు రెట్టింపు యివ్వబడగలవని ఆయన తెలిపారు. సహాయశాఖకృషిలో పాల్గొంటున్న బాధ్యతగల సాంఘిక సేవాసంస్థలు వలసిన బియ్యాన్ని సరసరఫరా దుకాణాల్లోని అమ్మకం రేటుకే కొన్చిన్ లోని కేంద్రగోదాములనుండి కొనవచ్చునని ఆయన వెల్లడించారు.

శ్రీ థామస్ నిన్న సముద్రతీరం కోతకుగురైన ప్రాంతాల్ని పర్యటించి వచ్చారు.

కేంద్రప్రభుత్వ రవాణాసౌకర్యాల మంత్రి రాజబహద్దర్ నేడు విమానంలో త్రివేంద్రం వచ్చారు. తాను తన ప్రయాణంలో కేరళ అంతటా చాలభాగం జలమయమైనట్లుచూశానన్నారు. భారీనష్టమేసంభవించిందని ఆయన అన్నారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీశానుపిళ్లై, మరి ఆర్గురు మంత్రులు, ఉన్నతాధికారులు యీవేళ 8 న్నర గంటల పాటు త్రివేంద్రంనుండితిరుచూరుజిల్లా వరకూ విమానంలో వరద ప్రాంతాలను పరిశీలించారు. వీరికి యీపరిశీలనలో విశాల ప్రాంతం జలమయమై కన్పించింది. అల్వాయి, పరూర్ ల పరిసరాలు ఘోరంగా నష్టపడినట్లు తెలిసింది. కొన్నిచోట్ల కొబ్బరిచెట్లపై మట్టలుమాత్రమే నీటిమీద కనిపిస్తున్నాయి. కేరళకు ధాన్యాగారంగా పేర్కొనబడే కుట్టనాడ్ పూర్తిగా నీట మునిగిపోయింది. రోడ్లు మునిగిపోవడం ఒక లెక్కలోదికాదు. హరిజన సంక్షేమ మంత్రి కె. కుట్టంబు కొండలుకూలి పలువురు చనిపోయిన అత్తపడి ప్రాంతానికి బయలుదేరి వెళ్ళారు.

కేరళలో అతి వృష్టి ప్రారంభమై మూడువారాలవుతున్నది.

కేరళలో యావత్తు సిబ్బంది ప్రస్తుతము వరదబాధితుల సహాయ కార్యక్రమ నిర్వహణకే వినియోగింపబడుతున్నది.

వరద బాధితులపట్ల సానుభూతిని వెల్లడిస్తూ తన విచార సందేశాల్ని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు కేరళ, మద్రాసు గవర్నరులకు అందజేశారు.

కేరళలో నిన్నటివరకూ నీటి ముంపునకు పాలుగాని ప్రాంతాలు, నగరాలు కూడా నేడు ముంపు పాలయ్యాయని తెలియవచ్చింది. ఒక్క ఎర్నాకులం జిల్లాలోనే లక్షమంది నిరాశ్రయులైనట్లు కేంద్ర ఉపమంత్రి థామస్ చెప్పారు.

నుబ్రాను రాష్ట్రంలో

కాశ్మీరుపై వరదలు ఇంకా ఉధృతమౌతున్నందున భవానీ నగరంలోకి నీరు ప్రవేశించింది ఇక్కడగల రోడ్ వంతెనకు ఒక్క అడుగు మాత్రమే భాకీలో నీరు ప్రవహిస్తున్నది భవానీ నది కూడా వరదల్లో నేఉంది. భవానీ నగర మధ్యంలోని బస్సుస్టాండులో 5 అడుగులలోతు నీరు నిలిచి ఉంది. ఈరోడ్ నగరంలో వాటర్ వర్క్సు కేంద్రం కావేరీనీటముగిపోయింది కోయంబత్తూర్ జిల్లాను సేలంజిల్లాను కలుపుతున్న పాలిపాలెం వంతెన మునిగిపోయింది.

మైసూరు వరదలు

మైసూరు రాష్ట్రంలో కావేరి, కాంచనీ; హేమావతీ, లక్ష్మణతీర్థ నదులన్నీ ఉప్పొంగుతూనే ఉన్నాయి. కృష్ణరాజసాగర్ రిజర్వాయర్ దిగువన కావేరిమీదగల రామసామి ఆనకట్ట వద్ద ఆరు శవాలు దొరికాయి. మైసూరునుండి వెరియపట్నం విడదీయబడింది. మధ్య నున్నవంతెన నీటమునిగిపోయింది. శ్రీరంగపట్నములో వందేళ్ళనాటి వెల్లస్లీ వంతెన కూడ మునిగిపోయింది. నర్సిపూర్ తాలూకాలో 15 చదరపుమైళ్ళ మేర అంతా సముద్రమైపోయింది.

తిరిగి త్రిశూల శిఖరారోహణ

భారత పర్వతారోహక బృందం మూడవ విజయం

న్యూఢిల్లీ, జూలై 6

గర్హ్వాల్ హిమాలయా పర్వతాలలో 23,870 అడుగుల ఎత్తయిన త్రిశూల శిఖరాన్ని భారత పర్వతారోహక దళంలో కొంతమందిసభ్యులు అధిరోహించారని ఆ బృందం నాయకులు శ్రీ గుర్‌దయాల్ సింగ్ వద్దనుంచి చేరిన తంతినిబట్టి తెలుస్తున్నది. వారు పట్టపగలే యీ శిఖరాన్ని అధిరోహించారనీ, అంతకు ముందు వెన్నెలలో ఆ శిఖరాన్ని ఆరోహించాలన్న ప్రయత్నం వాతావరణం అకస్మాత్తుగా ప్రతికూలముగా మారినందున విఫలమయిందని కూడా ఆతంతి వార్తలో పేర్కొనబడింది.

గతవత్సరం రోజులలోనూ యీ బృందం సభ్యులు అధిరోహించిన శిఖరాలలో ఇది మూడవది.

భారత పర్వతారోహకులు యీ శిఖరాన్ని ఇదివరకే మూడుసార్లు అంటే 1951 లోనూ, 1956లోనూ, 1958 లోనూ అధిరోహించారు.

కేంద్ర కార్మిక ఉపమంత్రి యునైటెడుస్టేట్సు ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 6

కేంద్ర కార్మిక ఉపమంత్రి లలిత్ నారాయణమిశ్రా మరో ఆరుగురు కార్మిక నాయకులు త్వరలో మన దేశము నుండి యునైటెడ్ స్టేట్సు పర్యటనకు వెళ్ళుతున్నారు. అక్కడ వీరు కార్మిక సంఘాలు వాని నిర్వహణ గూర్చి పరిశీలన జరుపుతారు.

బెర్లిన్: కృశ్చేవ్, యుల్ బ్రిచ్, మాక్మిలన్ ప్రకటనలు

మాస్కో, జులై 6

జర్మన్ శాంతి సంధి కుదుర్చుకొనబడి, పశ్చిమబెర్లిన్ పరిస్థితి సాధారణీకరించబడితే యావత్ప్రపంచ శాంతికి దోహదం కాగలదని రష్యాప్రధాని కృశ్చేవ్ నేడు క్రెమ్లిన్‌లో రష్యా-ఉత్తర కొరియా స్నేహసమ్మేళనంలో ప్రసంగిస్తూ అన్నాడు.

నేడు తూర్పు బెర్లిన్‌లో తూర్పు జర్మనీ దిగువ సభలో ప్రసంగిస్తూ తూర్పు జర్మనీ అధిపతి వాల్టర్ యుల్ బ్రిచ్ అఖిల జర్మనీ శాంతి సంధి సమస్య యుద్ధానికి దారితీయబోదనీ ఈయేడాదిలోగా జర్మనీ శాంతిసంధి జరుగుతుందనీ పాశ్చాత్య రాజ్యాలు కలిసిరాకపోతే తూర్పు జర్మనీ శాంతి సంధి అయినా కుదురుతుందనీ అన్నాడు. తూర్పు జర్మనీ ఒక్కటుపాకినయినా కాల్చబోదనీ. సంప్రదింపులద్వారా సమస్య శాంతియుత పరిష్కారానికి ప్రయత్నిస్తుందనీ యుల్ బ్రిచ్ ప్రకటించాడు.

నేడుమాస్కోలో కృశ్చేవ్ ఉత్తర కొరియా ప్రధాని కిమిల్ సుంగ్‌లు ఒక ఒప్పందంపై సంతకాలుచేశారు. ఉత్తరకొరియాపై దాడి జరిగితే రష్యాపై జరిగినట్లే రష్యా భావిస్తుందని కృశ్చేవ్ అన్నాడు. ప్రస్తుతం దక్షిణకొరియా, జపాన్‌లలో ఉన్న పశ్చిమశ్వాల నాయన విమర్శించాడు.

నేడే బ్రిటిష్ కామన్స్ సభలో ప్రశ్నలకు జవాబిస్తూ ప్రధాని మాక్మిలన్ బెర్లిన్ సమస్యపై పాశ్చాత్య శిఖరాగ్రసమావేశావశ్యకత లేదన్నాడు. బెర్లిన్ సమస్యపై బ్రిటన్ గాని మరో దేశంగాని యుద్ధానికి దిగదు అని ప్రకటించాలన్న సూచనను మాక్మిలన్ నిరాకరించాడు తాను ఇప్పట్లో బెర్లిన్ పోయే అవకాశం లేదన్నాడుకూడా.

చేనేత పరిశ్రమకు ప్రత్యేక శాఖ

శ్రీ కోటయ్యగారి సూచనకు హర్షం

హైదరాబాదు, జులై 6

ఆంధ్ర ప్రదేశ్ హ్యాండ్ లూమ్ అడ్వయిజరీ బోర్డుసభ్యులు వి. వెంకట నర్సయ్య యిలా తెలుపుచున్నారు:-

చేనేతపరిశ్రమ ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేకశాఖగా వుండవలెనని శ్రీ వగిగడకోటయ్యగారు చేసిన సూచన హర్షదాయకముగా యున్నది. యీ విషయమై ప్రభుత్వమువారు గుంతకల్లు మిల్లు చెయిర్మన్ శ్రీ ఐ. వీరభద్రరావుగారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించినట్లు సదరు కమిటీ చేనేతపరిశ్రమకు ప్రత్యేకశాఖ వుంచవలెనని కోరడం జరిగిందని తెలియచున్నది.

ప్రభుత్వమువారు చేనేత పరిశ్రమ అభివృద్ధి దృష్ట్యా వెంటనే చేనేత పరిశ్రమ ప్రత్యేకశాఖ ఏర్పడునట్లు చూడవలసినదిగా కోరుచున్నాను.

లాల్‌గడీలో ప్రాథమిక పాఠశాలా భవనం

ఉపముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 6

మేడ్చల్ జిల్లాకులోని లాల్‌గడి గ్రామస్థులు నిర్మించిన ప్రాథమిక పాఠశాలా భవనానికి ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి యీ నెల 1 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. నిరంధ్ర విద్యాపథకాన్ని విజయవంతం చేయడానికి మనః పూర్వకంగా సహకరించవలసిందిగా ఆయన యీసందర్భంలో గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాలాభవన నిర్మాణానికి యథాశక్తి సహాయం చేసినందుకు గ్రామ ప్రజలకూ, భవన నిర్మాణానికి నిచేశన స్థలాన్ని దానంగా ఇచ్చినందుకు ప్రత్యేకించి చాకలి రామయ్యకు ఉపముఖ్యమంత్రిఅభినందనలుతెలిపారు

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి ప్రసంగిస్తూ నిరంధ్ర ప్రాథమిక విద్యాపథకాన్ని జయప్రదం చేయడానికి సమితి సంపూర్ణంగా తోడ్పడగలదని మంత్రికి హామీ ఇచ్చారు. శాసన సభ సభ్యుడు శ్రీ రామారావు, శ్రీ కృష్ణరావు, శ్రీ వి. వెంకట్రామారెడ్డి, శ్రీ పిచ్చయ్య ప్రభృతులు ప్రసంగించారు

గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. సుధాకరరెడ్డి వందన సమర్పణంచేశారు. ఈ సందర్భంలో బుర్రకథ ఏర్పాటుచేశారు.

టాండన్‌కు భారతరత్న బిరుదం

అడిషనల్ జిల్లా మెజిస్ట్రేటుచే అందివ్వబడినది

బహోలుడ్, జులై 6

మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తమ్‌దాస్ టాండన్‌కు ఇవ్వబడిన భారతరత్న బిరుదాన్ని గత సాయంత్రము ఇక్కడి అడిషనల్ జిల్లా మెజిస్ట్రేటు టాండన్ గృహానికి వెళ్ళి శ్రీ టాండన్‌కు అందజేశాడు. టాండన్ గత రెండు సంవత్సరాల నుండి వ్యాధిగ్రస్తునిగా ఉన్నాడు. రాష్ట్రపతి పక్షాన ఈ బిరుదం అందివ్వడమైనది.

జులై 16 న నెహ్రూ శ్రీనగర్ ప్రయాణం

శ్రీనగర్, జులై 6

ఐదు రోజుల మకాంకై ప్రధాని నెహ్రూ ఈనెల 16 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు.

శ్రీనగర్ లో ఉండగా ప్రధాని నెహ్రూ కొన్ని అభివృద్ధి ప్రాజెక్టుల సందర్శిస్తారు. రానున్న జనరల్ ఎన్నికలు జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రపు మూడవ సంచవర్ష ప్రణాళికను గూర్చి గూడా రాష్ట్ర మంత్రి మండలితో చర్చిస్తారు.

"దేశభద్రతకు, సమితిసభ్యత్వానికి గ్యారంటీ లభించాలి"

న్యూయార్క్, జూలై 6

ఐక్యరాజ్య సమితిలో కువైత్‌కు సభ్యత్వం లభించగలదన్న గ్యారంటీ దొరికే వరకూ కువైత్‌నుండి బ్రిటిష్ సేనల ఉపసంహరణను కువైత్ ప్రభుత్వం కోరబోదని భద్రతా మండలిలోని కువైత్ ప్రతినిధి అబ్దుల్ అజీజ్ హుసేన్ నేడు విలేఖరులగోష్ఠిలో వెల్లడించాడు.

బ్రిటిష్ సేనలను వైదొలగనలసిందిగా కోరడానికి ముందు కువైత్‌ను కబళించడానికి సన్నాహాలతో నిలుస్తున్న ఇరాక్ ప్రమాదం కూడా దూరంకావాలని కోరుతున్నామని కువైత్ ప్రతినిధి చెప్పాడు. కువైత్ నుండి విదేశీ సేనలు వెడలిపోవలసిన మాట నిజమే. అయితే కువైత్‌పై దాడి జరుగదన్న నమ్మకం ముందు మాకు కలగాలి అని ఆతడు తెలిపాడు

కువైత్‌లో యిప్పుడు బ్రిటిష్ సేనలతోపాటు సౌదీఅరేబియా సేనలు కూడా వున్నాయి.

బ్రిటిష్ సేనలు వైదొలగాలని యు.ఏ.ఆర్. అభ్యర్థన

కువైత్‌కు ఇరాక్‌వల్ల దురాక్రమణ ప్రమాదం ఏర్పడినదని చెప్పుతూ బ్రిటన్ తన సైన్యాల పంపడము వల్ల ఒక్క ఇరాక్ ప్రజలకేకాక పూర్తి అరబ్ ప్రపంచానికి ప్రమాదం ఏర్పడినదని ఐక్య అరబ్ రిపబ్లిక్ భావిస్తున్నది.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్ష వ్యవహారాల స్టేట్ మంత్రి కర్నల్ అబ్దుల్ ఖాదర్ హాతిమ్ కువైత్‌లో ఏర్పడిన పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ పై విధంగా తెలిపారు. కువైత్ వివాదాన్ని శాంతియుత పద్ధతుల ద్వారానే పరిష్కరించగలమని బలప్రయోగం జరుగదని ఇరాక్ హామీ ఇచ్చిన తర్వాత కువైత్‌లో బ్రిటన్ సైన్యాలు ఉంచడం బలప్రదర్శన ఇతర దేశాలపై ఒత్తిడి తేవడం మినహా అన్యథా కాదు అని అన్నారు వీరు.

ఇరాక్ ప్రధానితో త్వరలో సౌదీఅరేబియా రాజు సమావేశం

ఇరాక్ ప్రధాని జనరల్ అబ్దుల్ కరీంకాసింకు కువైత్ వివాదాన్ని గూర్చి తర్చిస్తానని సౌదీఅరేబియా రాజు లేఖ వ్రాశారని విరిరువురు సరిహద్దులో ఒక చోట కలువగలరని చెప్పబడుతున్నది.

కైరోలో జరిగిన అరబ్ లీగ్ కౌన్సిల్ సమావేశంలో ఈ సమాచారం వెల్లడి చేయబడినదట.

కువైత్‌కు అరబ్ లీగ్‌లో సభ్యత్వమివ్వబడే పక్షంలో లీగ్ నుండి తాను వైదొలగుటకు ఇరాక్ నిర్ణయించుకొన్నది.

ఇండియా ఆహార ధాన్యాల ఎగుమతి చేయగలదు

అయినా ఎక్కువపండించడంవల్ల కొత్తసమస్యలు ఉత్పన్నమవుతాయని శ్రీ పాటిల్ వివరణ

లండన్, జులై 6

వర్తమాన సంవత్సరములో భారతదేశములో ఆహారోత్పత్తి 80 మిలియన్ టన్నులకు అదుకోగలదని భారత ఆహార మంత్రి శ్రీఎస్- కె.పాటిల్ ఇక్కడ తెలిపారు.

భారతదేశం వాస్తవముగా ఆహార ధాన్యాల ఎగుమతి చేసే స్థితిలో ఉన్నదని కాని ప్రస్తుతం ఆపనికి పూనుకోకపోవడానికి గల కారణం స్వయముగా ఆహారధాన్యాల నిల్వచేయాలనే తలంపు మాత్రమేనని శ్రీ పాటిల్ వివరించారు. ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తిచేయడము గూడా మంచిదికాదని అందువల్ల ఉత్పత్తిపెరిగి కొన్ని ఇతరదేశాలలో ఏర్పడినట్టి సమస్యలే ఏర్పడగలవని వివరించారు. భారత దేశములో ఆహారోత్పత్తి మిగులుగా ఉన్నదని గత పదిసంవత్సరాల ఉత్పత్తి వివరాల తీసుకుంటే యీ అంశం స్పష్టంకాగలదని శ్రీ పాటిల్ సూచించారు.

ఆరువారాల ప్రపంచ పర్యటన తర్వాత స్వదేశానికి వెళ్ళుతూ పాటిల్ యిక్కడికి వచ్చారు. తాము యునైటెడ్ స్టేట్సుకు వెళ్లి ఇండియా చక్కెర అమెరికాకొనేలానికరపరచుకోవచ్చామన్నారు.

ప్రపంచంలోకెల్లా ఎక్కువభూమి భారతదేశములో సేద్యం క్రింద ఉన్నదని వివరాల తెలిపారు. ఇండియాలో 41 శాతం, ఇండోనీషియాలో 29 శాతం యునైటెడ్ స్టేట్సులో 18 శాతం కెనడాలో 8 శాతం మాత్రమే భూమి సేద్యంక్రింద ఉన్నది. భారతదేశం ఇంకా ఎక్కువభూమిని వ్యవసాయంలోకి తేబోదని ఆ విధముగా చేసిన ఆడవుల తగ్గించవలసి రాగలదన్నారుపాటిల్. అందువల్ల ఆధునిక పద్ధతులలో సాంద్ర వ్యవసాయాన్ని ప్రవేశపెట్టాలన్నారు.

శ్రీసంజీవరెడితో శ్రీ పళ్ళంరాజు చర్చలు

త్రిచూర్, జూలై 6

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున పళ్ళంరాజు యీ వేళ శ్రీ సంజీవరెడ్డిని ఆయన గృహంలోకలిసి 15 నిమిషాలు మంతనాలు జరిపారు.

రాష్ట్ర మంత్రులు శ్రీఅల్లూరి, శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంటరాగా యిటీవల కాంగ్రెసు అధ్యక్షుడు పిన పరగటన జ్ఞప్తిఅనంతరం కాంగ్రెసు వాదుల్లో లభించిన చైతన్యం, రాష్ట్రములోని రాజకీయ ధోరణులు ఇరువురి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

ఆర్. టి. సి. పాత బస్సుల తీసివేత

క్రమంగా జరుపబడగలదని వెల్లడి

హైదరాబాదు, జులై 6

వీలయినంత త్వరలో 400 పాత బస్సుల తీసువేసి వానిస్థానే కొత్తవి ప్రవేశ పెట్టాలని అనంత రామకృష్ణన్ కమిటీ చేసిన సూచనను ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ ఆమోదించినది.

ఇప్పటి వరకు 200 పాత బస్సుల ఆర్.టి.సి. తీసివేసింది మిగతా ఆరువందల బస్సుల డబ్బు వీలును చూచుకొని క్రమంగా తొలగించడమవుతుంది.

ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ చెల్లించుపన్నులు

తగ్గించాలని కార్పొరేషన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని శ్రీ పాయ్ వెల్లడి

హైదరాబాద్, జులై 6

ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ ప్రతి సంవత్సరం చెల్లిస్తున్నపన్నులను తగ్గించాలని ప్రభుత్వానికి సూచించినట్లు కార్పొరేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ నేడు విలేఖరులకు తెలిపారు.

1961-62 లో కార్పొరేషన్ రు. 122 లక్షల పన్నులు చెల్లించిందని యీ సందర్భమున ఆయన పేర్కొన్నారు. 45 సీట్లుగల బస్సులకు ఆంధ్ర ప్రాంతంలో 18,000, తెలంగాణా ప్రాంతంలో 5,000 ప్రతి సంవత్సరం పన్నుల క్రింద చెల్లించబడుచున్నవి. రెండు ప్రాంతాలలోని విభేదాన్ని తొలగించాలని కూడ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరిందట. అట్టి తొలగింపు మూడు సంవత్సరాలలో పూర్తి కావచ్చునని శ్రీ పాయ్ ఆశించారు.

కార్పొరేషన్ అభిప్రాయాలు వెలిబుచ్చబడిన అనంతరామకృష్ణ కమిటీ నివేదికను గూర్చి వివరిస్తూ యితర రాష్ట్రాలతో పోల్చినచో ఆంధ్రలో పన్నులధికముగాయున్నవని, సంవత్సరానికి ప్రతి బస్సుపై మద్రాస్‌లో 5,500, బొంబాయిలో 8,800 మాత్రమే పన్ను విధింపబడుచున్నదని శ్రీ పాయ్ తెలిపారు.

ప్రభుత్వం పన్నులను తగ్గించినచో రోడ్డురవాణా కార్పొరేషన్ మంచి లాభాలను గడిస్తుందని ప్రధాన కార్యదర్శి అభిప్రాయపడ్డారు. డ్రైవర్లు, కండక్టర్లు సమర్థవంతంగాపనిచేసేలాగు చేయుటకు ఒక పథకం కార్పొరేషన్ పరిశీలనలోయుందట. ఈపథక ప్రకారము ప్రతిబస్సు గంటకు 25 నుండి 30 మైళ్ళవేగమే కలిగి యుండాలి. అంతకు అధిక వేగంతో నడిపినయెడల ఖర్చు అధికమౌతుందట. గంటకు 30 మైళ్ళవేగాన్ని మించకుండా డ్రైవర్లు శ్రద్ధవహించిన సంవత్సరానికి కార్పొరేషన్ 8లక్షలుమిగులుచోగల్గుతుందని శ్రీ పాయ్ వెల్లడించారు. అదే విధముగా కండక్టర్లు బస్సులనుసమయానుకూలముగా నడిపిస్తూ ప్రజలకు మేలు చేకూర్చాల్సియుంటుంది. ఈ విధంగా కార్పొరేషన్‌కు మిగులుబాటయ్యే డబ్బును డ్రైవర్లకు, కండక్టర్ల కుసమర్థవంతంగా పనిచేసినందుకు బోనస్ రూపంలో వినియోగించవచ్చని శ్రీ పాయ్ అన్నారు. ఇట్టి పథకంబొంబాయిలో అమలు పరచబడుచున్నదని, ఆంధ్రప్రదేశ్‌లోగూడ దీనినమలు పరచవచ్చని ఆయన తెలిపారు

అనంతరామకృష్ణ కమిటీ సూచనలనుగూర్చిప్రస్తావించి కార్పొరేషన్ రైరిక్రేడింగు ప్లాంటును స్థాపించే విషయాన్ని ప్రస్తుతమధికారులు పరిశీలిస్తున్నారని, అందుకై 7 లక్షలు ఖర్చు అవుతుందని, ప్లాంటునుస్థాపించుటవల్ల కొంత ఖర్చు తగ్గేట్లున్నచో యిచట గూడ స్థాపించబడుతుందని, హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్సుతో బాడీ బ్యాల్డింగునకై 10 సంవత్సరాలఒడంబడిక చేసినందున 1967 వరకు బాడీబ్యాల్డింగుప్లాంటుస్థాపన ప్రశ్నే లేదని, కార్పొరేషన్ విస్తృతీకరణ కార్యక్రమాలతోపాటే డివిజన్‌లను తిరిగి యేర్పాటు చేయుట జరుగుతుందని శ్రీ పాయ్ తెలిపారు.

రోటరీక్లబ్బుఅధ్యక్షులుగ డాక్టరు రాంజీ ఎన్నిక

హైద్రాబాద్, జులై 6

1961-62 సంవత్సరమునకు హైదరాబాదు రోటరీ క్లబ్బు అధ్యక్షులుగ డాక్టరు ఆర్.డి. రాంజీ, ఉపాధ్యక్షులుగ శ్రీ వి. వెంకటరామన్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు గతరాత్రి రిట్జుహోటల్ లో నిర్వహింపబడినవి.

పదవీ విరమణ చేయుచున్న అధ్యక్షులు శ్రీ పన్నాలాల్ భండారి నూతనాధ్యక్షుని ఆహ్వానిస్తూ రోటరీ క్లబ్బు సేవలు ప్రజానీకానికి విస్తృతముగా లభించేలా ఆయన శ్రద్ధతీసుకుంటారనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ప్రపంచప్రజలకు రోటరీ ఉద్యమం లాభసాటియైనదని, దాని పనులను రోజురోజుకు మారుచున్న పరిస్థితుల కనుగుణముగా విస్తృతం చేసుకునే అవసరమెంతైనా యుందని ఆయన అన్నారు.

నగరప్రాంతాల అభివృద్ధికి కృషి చేయునట్టి సంస్థలు ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో యెన్నో యున్నాయని, అందుకే రోటరీక్లబ్బు యిపుడు గ్రామప్రాంతాల అభివృద్ధికై కృషి చేయ సంకల్పించిందని, హైదరాబాద్ రోటరీక్లబ్బు యువకుల సంక్షేమానికి కూడ పాటుపడవచ్చని శ్రీ భండారి తెలిపారు.

తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు డా॥ రాంజీ సభ్యులకు కృతజ్ఞత తెలుపుతూ రోటరీ సంస్థవంటి సంస్థలకు నాయకత్వం వహించుట మిక్కిలి భారంతో కూడినపని అని, సంస్థ అభివృద్ధికి పాటుపడే బాధ్యత సభ్యులందరిపై యుందని, ప్రతిసభ్యుడు తనఅధికారాన్ని దత్తంచేయకున్నతన కధికారమే యుండదని, పదవీవిరమణ చేయుచున్న అధ్యక్షుని ఆదర్శంగా నుంచుకొని సంస్థఅభివృద్ధికి కృషిచేస్తానని తెల్పారు.

పదవీవిరమణ చేయుచున్న రోటరీ క్లబ్బు కార్యదర్శి డా॥ యు. ఆర్. పర్‌గొవాన్కర్ గతసంవత్సర నివేదికను సమర్పించారు.

హైదరాబాదు, జులై 6

శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ పునరుద్ధరణకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సహకారిక మంత్రి శ్రీ వి. రంగారెడ్డి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించింది.

ఈ ఆలయ పునరుద్ధరణ సంఘ సమావేశము ప్రథమముగా రేపు ముఖ్యమంత్రి నివాస గృహములో సాయంత్రము 5-30 గంటలకు జరుగగలదు. సమావేశమునకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారు.

నైరుతి ఆఫ్రికాలో సమితి కమిటీ ప్రవేశం

జరుగగలదని ఆఫ్రికన్ రాజకీయ సంస్థల విశ్వాసం

కేప్‌టౌన్, జులై 6

నైరుతి ఆఫ్రికాలోని ఆఫ్రికన్ రాజకీయ సంస్థలన్నీ ఐక్యరాజ్య సమితి విచారణ కమిటీ డాక్టర్ వాల్‌వోర్డు విధించిన నిషేధాజ్ఞను గూడా ఉల్లంఘించి సాహస్యాన్ని నేకరించగలదని భావిస్తున్నాయి. ఈ కమిటీ బచూనాలాండు ద్వారా నైరుతి ఆఫ్రికాలో ప్రవేశింపవచ్చునని తలచబడుతున్నది.

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన అంశములకు సీల్డు టెండర్లు 26-7-1961 సా॥ 3-0 గం॥ లోపు దిగువ సంతకము చేసిన వారికి అందజేయవలెను. అట్టి టెండర్లు అదేరోజు సా॥ 3-30 గం॥ తెరవబడును.

(1) ఈ లేబొరేటరీకి సంబంధి యున్నట్టి 45 ఎకరములలో పన్నుకోయుట మరియు తీసివేయుట. పన్నుకోయుటకు అంగీకరించిన తేదీ నుండి 8 మాసముల లోపు లోపి తీసివేయవలెను.

(2) 17-8-1961 నుండి ఒక సంవత్సరము కాలమునకు యీలేబొరేటరీకి సంబంధించి స్వాధీనములో వున్నట్టి 124 ఎకరములలోగల పన్నికను మేపు హక్కులు.

టెండర్ల వెంట కోరబడిన డిపాజిట్ పైకము రు. 150/- మొదలు దానికి రు. 250/- రెండవ దానికి పంపించవలెను. అంగీకరించబడిన టెండరుదారుల పూర్తి పైకమును డిపాజిట్‌గా తమ హక్కుల వుపయోగించుకొనే లోపు చెల్లించవలెను. అగ్రిమెంటుపై సంతకము చేయవలెను.

(సం) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
రీజనల్ రీసర్చ్ లేబొరేటరీ,
హైదరాబాద్-దక్కన్-9

[illegible]
[illegible]
ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్ శ్రీ ఆర్. శేషగిరిరావు [illegible] వారియునున్నారు. నేను నా భార్య కొరకు కంటి అద్దములు [illegible] అవసరము కలిగినది. డాక్టర్ గారి మర్యాద మరియు అనుభవము నన్ను ముగ్ధునిచేసినవి. నేను వారి కార్యాలయము చూడగా నాగరికత మూర్తీభవించి అధునాతన యంత్ర సామగ్రి అమర్చి అన్ని సౌకర్యములతో [illegible]చుండెను. వారి [illegible] "ఆనకా ఆప్టీషియన్స్" నిజాంపాహిరోడ్డున హైద్రాబాద్, సికింద్రాబాద్ లలో తనకు తానే సాటియనునట్లు కలదు. ప్రత్యేకముగా స్త్రీలకు మంచి సౌకర్యము కలదు. అనుభవజ్ఞుడయిన డాక్టర్ గారి తన నైపుణ్యత వల్ల ఏ ప్రకారము: ఏ ప్రకారము: అమర్చలెకో ఆయా అంగతుల ప్రకారము విభజించినదు అవసరముగల వారలకు చాలా సౌఖ్యము కలిగెను.

12-2-57
సం॥

తక్కువ ఖరీదు టెలివిజన్లు

ఒక్కొక్కటి పౌ. 17,000

న్యూఢిల్లీ, జులై 6

అభివృద్ధి చెందవలసిన దేశాలకు అందుబాటులో ఉండే తక్కువ ఖరీదు టెలివిజన్లను కేంబ్రిడ్జిలోని పైటెలివిజన్ సంస్థ తయారు చేసింది. కేంబ్రిడ్జి టెలివిజన్ అని దానిపేరు. ఒక్కొక్క టెలివిజన్ ఖరీదు పౌ 17,000. చాలా తక్కువ మందితో పనిచేయించవచ్చు. విద్యా వైజ్ఞానిక కార్యక్రమాలకు బాగా ఉపయోగపడుతుంది.

స్టుడియోలో రెండు కెమేరాలూ, వాటుగు శబ్దవిస్తరణ యంత్రాలూ, బాగా వెలుతురిచ్చే దీపాలూ ఉంటవి. కంట్రోల్ రూమ్‌లో 16 ఎమ్. ఎమ్. టెలి-సినీ యూనిట్లు రెండూ, ట్రాన్స్‌క్రిప్షన్ గ్రామఫోన్ యూనిట్లు రెండూ దూరశ్రవణయంత్రమూ, శబ్దప్రసార యంత్రమూ, ధ్వని ప్రసారక యంత్రమూ ఉంటవి. భవనము పైగా వంద అడుగుల ఎత్తున స్తంభాన్ని వెలకొల్పి "ఎయిరియల్"ను అమర్చుతారు.

ఇటువంటి కేంద్రం నుంచి ప్రసారమయ్యే బొమ్మలు ఎంతదూరంవరకూ బాగా కనిపించతవనేది ఆయా దేశముల భౌగోళిక స్వభావమునుబట్టి ఉంటుంది. మిట్టపల్లములు అంతఎక్కువగాలేని సమతల స్థలంలో వెలకొల్పే కేంద్రం నుంచి పదిమైళ్ళవరకూ బొమ్మలు బాగా తెరలమీదపడవచ్చు.

నిమిషానికి 55 అట్టపెట్టెలు తయారు చేసే యంత్రం

లండన్, జులై 6

సబ్బులిళ్ళలూ, గింజలూ, ఫేస్ పౌడర్ల వంటిని భద్రం చేయడానికి పనికివచ్చే పెట్టెలను నిమిషానికి 55 చొప్పున తయారు చేయడానికి ఉపయోగపడే యంత్రాన్ని సెప్టెంబరులో లండన్‌లో జరిగే యంత్రాల ప్రదర్శనలో చూపిస్తారు. అట్టలను కావలసిన కొలతల ప్రకారం త్వరత్వరగా యీ యంత్రం కత్తిరించి పెట్టెలుగా అంటించుతుంది. బంగీలు కట్టే వస్తువులను సరఫరా చేసేవారికి బాగా ఉపయోగపడుతుంది.

మిఠాయి, రొట్టెలూ, బిస్కట్లవంటి తినుబండారములను బంగీలుగా కట్టడానికి పనికివచ్చే యంత్రమును కూడా ఇంటర్నేషనల్ ప్యాకేజింగ్ ఎగ్జిబిషన్‌లో చూపించనున్నారు.

చాకలెట్ల పరిశ్రమకు ఉపయోగపడే యంత్రమునూ, చక్కెర పరిశ్రమలో ఉపయోగపడే యంత్రమునూ కూడా ప్రదర్శించుతారు.

డాక్టర్ ఎడ్వర్డు యంగర్

జూలై 11న హైదరాబాద్ రాక

మద్రాసు, జూలై 6

ప్రసిద్ధ అమెరికన్ చరిత్ర ప్రొఫెసరు డాక్టర్ ఎడ్వర్డుయంగర్ జూలై 11న హైదరాబాదు వచ్చి నాల్గు రోజులుంటారు. ఈయన ప్రస్తుతం ఇండియాలో 10 వారాలపాటు పర్యటిస్తున్నారు.

డాక్టర్ యంగర్ 14వ ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్సు సెమినార్‌లో ప్రసంగిస్తారు. ఆయన అలహాబాదు యూనివర్సిటీలో ఫుల్‌బ్రయిట్ ప్రొఫెసర్‌గా 1957-58 లో పనిచేశారు. తిరిగి 1960 వేసవిలో ఇండియా వచ్చివెళ్ళారు. అమెరికాలో అనేక యూనివర్సిటీలలో పదేళ్ళపైగా వర్జీనియా యూనివర్సిటీలో ప్రొఫెసరుగా ఉన్నారు.

డా॥ యంగర్ మద్రాసు, మైసూరు కేరళ రాష్ట్రాలుకూడా సందర్శిస్తారు.

[illegible]
(శాలివాహన శకము: 16-4-1883)
7-7-1961 శుక్రవారము

"అనలునకు రవికిని శశాంకునకును గ్రహతారకములకును దేజంబెవ్వని వలన నావహిల్లెడు నమోఘాధిక తేజుఁ గొల్తు నవ్విశ్వాత్ముఁన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

7, జూలై 1961
శుక్ర వారము

అఖిల భారత సంస్కృత సాహిత్య సమ్మేళనము

కలకత్తా నగరములో అఖిల భారత సంస్కృత సాహిత్య సమ్మేళనము జరిగినది. ఈసమ్మేళనములో దేశములోని వివిధ ప్రాంతాల నుండి అయిదు నూర్ల మంది ప్రతినిధులు పాల్గొనినారు. ఈ సభలకు సంబంధించిన సర్వ వృత్తాంతములు పత్రికలలో ప్రకటితమైనవి. స్వయముగా రాష్ట్రపతి రాజేంద్రబాబు యీ సమ్మేళన సభలను ప్రారంభించినారు. ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీ సభలకు ప్రత్యేకముగా ఒక సందేశము పంపించినారు. ఈ ఉభయులు సంస్కృత భాషా ప్రాధాన్యమును చక్కగా ఉద్ఘాటించియున్నారు.

సంస్కృత భాషను గూర్చి యెంత చెప్పినప్పటికిని తక్కువే; సహస్రాబ్దాల నుండి భారతీయ సంస్కృతికి సంస్కృతభాష నిజేపమై యున్నది. మన మతము, విజ్ఞానము, సాహిత్యము, కళలు మొదలైన వాని కన్నింటికిని సంస్కృత భాష ఆటపట్టయియున్నది. భారతీయ భాషలన్నింటిమీద సంస్కృత ప్రభావము స్పష్టముగా కనుపించుచున్నది. ఇంతమాత్రమే కాదు, కొన్ని శతాబ్దాల క్రింద, సంస్కృత భాష ఆసియా ఖండములోని అన్ని దేశాలయందును ప్రచారములో నుండెను. నిజానికి ఆ రోజులలో సంస్కృతము సమస్త ఆసియాకు చెందిన భాషగా అభివృద్ధి చెందినది. ఈనాడు నేపాలు, ఆఫ్ఘనిస్తాన్, మధ్య ఆసియా, దక్షిణ ఆసియా ప్రాంతాలలో సంస్కృత భాషా బోధనకు యేర్పాటులు జరిగినవని చెప్పినచో, సంస్కృత భాషా ప్రాధాన్యము చక్కగా వెల్లడి కాగలదు. రాష్ట్రపతి రాజేంద్రబాబు తమ ప్రారంభోపన్యాసములో యీసంగతుల నన్నింటిని చక్కగా వివరించియున్నారు.

ఈ నాడు మన దేశములో ప్రాంతీయ భాషల అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధను తీసికొనుట జరుగుచున్నది. హిందీతో పాటు యితర దేశీయ భాషలు విద్యాబోధనలోను పరిపాలనలోను ప్రధాన స్థానము నాక్రమించి, ముందడుగు వేయుచున్నవి. ఈనాటి అవసరాలకు అనుగుణముగా హిందీతో పాటు దేశీయ భాషలు అభివృద్ధి పొందవలెననినచో అనివార్యముగా యీ భాషలన్నియును సంస్కృతము మీద ఆధారపడక తప్పదు. నూతన శబ్దాలను కూర్చుటకు సంస్కృత భాష అత్యంత ప్రయోజనకారి. సంస్కృతములో కూర్చిన శబ్దజాలమును సమస్త భారతీయ భాషలు తమలో యిముడ్చుకొని ఉపయోగించుకొనవచ్చును. కావున యీనాడు సంస్కృత భాషాభ్యాసము మిక్కిలి ఉపయుక్తమని వేరుగా చెప్పవలసిన అవశ్యకతలేదు. ఈ సందర్భమున ఒక సంగతి గమనించవలసియుండును. గడచిన కొన్ని శతాబ్దాలలో భారత దేశములోని వివిధ భాషల యందు సంస్కృత శబ్దాలు భిన్నమైన అర్థాలలో ఉపయోగించుట జరిగినది. ఈ భిన్నత్వమును తొలగించి, సంస్కృత భాషా శబ్దాలు అన్ని భాషలలో ఒకే అర్థములో ఉపయోగించుటకు అనుగుణముగా సంస్కృత భాషాభివృద్ధి యీ నాడు సకల భారత స్థాయిలో జరుగవలసియుండును.

అన్నిటికన్న మిన్నగా భారతదేశములోని అన్ని భాషల వారిని, అన్ని ప్రాంతాల వారిని ఏకసూత్రమున బంధించి, భారత జాతీయతకు మూలకందముగా సంస్కృత భాష రాణించినది. ఈనాడు మన జాతీయ సమైక్యతకు సంస్కృత భాష మిక్కిలి ఉపయోగకరమైనది. ఈ సత్యమును గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కృత భాషా బోధనకు వివిధ ప్రాంతాలలో అవసరమైన యేర్పాటులు గావించినవి. దరాభంగా వారణాసి నగరాలలో ప్రత్యేకముగా సంస్కృత విశ్వ విద్యాలయాలు స్థాపితమైనవి. సంస్కృత భాషా ప్రచారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసికొనుచున్న శ్రద్ధ పట్ల రాష్ట్రపతి రాజేంద్రబాబు తమ సంతృప్తిని ప్రకటించియున్నారు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినట్లుగా కేవలము గతమును గూర్చి గర్వించిన ప్రయోజనము లేదు; ఆ గతమునకు అనుగుణముగా వర్తమానమును, భవిష్యత్తును రూపొందించుటను గూర్చి సంపూర్ణమైన కృషి జరుగవలసియుండును. సంస్కృత భాషాభివృద్ధి యీ కృషిలో ప్రధాన భాగము కావలసియుండును.

టిబెట్ కాందిశీకుల బాలకు పునరావాసం

250 కుటుంబాలకు కల్పించ మధ్యప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

భోపాల్, జులై 6

మధ్యప్రదేశ్ ప్రభుత్వం తమరాష్ట్రములో 250 కాందిశీక కుటుంబాలకు ఆవాస సౌకర్యాల కల్పించడానికి నిర్ణయించినది.

మధ్యప్రదేశ్ రెవెన్యూ మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శిని ఇద్దరుసభ్యుల టిబెటియన్ ప్రతినిధివర్గం కలిసి టిబెటియన్ కుటుంబాలకు కల్పించవలసిన పునరావాస సౌకర్యాలను గూర్చి చర్చించింది.

రాష్ట్రపతికి నరేంద్రజీ తంతి

సచివాలయ భవనాలకు శంకుస్థాపన జరుపవద్దని అభ్యర్థన

హైదరాబాద్, జులై 6

బేగంపేటలో సచివాలయ భవనాలకు శంకుస్థాపన చేయడానికి అంగీకరించవద్దని ఆర్యసమాజ నాయకుడు పండిత్ నరేంద్రజీ నిన్న రాష్ట్రపతికి ఒక తంతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు, ఉద్యోగులకు చాల అసౌకర్యకరం కాగల బేగంపేటప్రాంతంలో సచివాలయ భవనాల నిర్మాణానికి ఇంగితజ్ఞుడయిన ప్రతి పౌరుడూ ప్రతికూలముగానే ఉన్నట్లాయన తనతంతిలో తెలిపారు.

ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య విద్యారంగం

ప్రభుత్వానికి రావు సంఘము చేసిన సిఫార్సులు

న్యూఢిల్లీ, జులై 6

దేశపు ఆర్థికాభివృద్ధి కృషిలో ఆసక్తి జనింపచేసి, అందుకు తోడ్పడగలిగేందుకు తగు జ్ఞానాన్ని అందజేసి, విద్యార్థుల దృక్పథాన్ని తదనుగుణముగా మలచడమే వాణిజ్య విద్యధ్యేయం కావాలని ప్రత్యేక వాణిజ్య విద్యా విధాన పరిశీలక సంఘం తన నివేదికలో తెలియ జేసింది.

ఆనివేదికను లాంఛనముగా కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి, అఖిలభారత సాంకేతిక విద్యాసంస్థ అధ్యక్షులూ అయిన ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌కు ఆ ప్రత్యేక సంఘము నాయకులు డాక్టరు వి. కె. ఆర్. వి. రావు సమర్పించారు.

భారతదేశములో వాణిజ్య విద్యా విధానాన్ని గురించి కూలంకషంగా పరిశీలన జరిపి, దాన్ని అభివృద్ధికి, పునర్వ్యవస్థీకరణకూ తగు సిఫార్సులు చేసేందుకుగాను ఈప్రత్యేక సంఘాన్ని ప్రొఫెసరు హుమాయూన్ కబీర్ అఖిలభారత సాంకేతిక విద్యాసంస్థ అధ్యక్షుని హోదాలో 1958ఏప్రిల్ లో నియమించారు.

నేటి ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య రంగపు నిపుణులూ, నిర్వాహకులూ అవసరము కాగలరనీ, అట్టివారిని తయారు చేయడమే వాణిజ్య విద్యా విధానము లక్ష్యము కావాలనీ యీ సంఘము పేర్కొన్నది. ఎక్కువగా వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో ఉన్నత స్థానాలు పొందగలవారిని తయారు చేయడము వాణిజ్య విద్యా విధానము ఉద్దేశంకాదనీ, అనుభవం ద్వారా వచ్చే అవకాశాలను సద్వినియోగపరచుకుంటూ, వాణిజ్య ప్రపంచములో ఉన్నత స్థానాలు అలంకరించడానికి వీలుగా విద్యార్థులలో ఒక ప్రత్యేక అభిలాషను కలిగించడమే ముఖ్యమనీ యీసంఘం అభిప్రాయం.

వాణిజ్యవిద్యలో జాతీయడిప్లొమా తరగతులు నిర్వహించాలని యీ సంఘము సిఫార్సు చేసింది. అఖిలభారత వాణిజ్య విద్యామండలిని యేర్పాటు చేయాలనీ, అదికూడా అఖిలభారత సాంకేతిక విద్యామండలి పనిచేసే తీరులోనే పనిచేయాలనీ యీ సంఘము సిఫార్సు చేసింది. వాణిజ్య విద్యా ప్రమాణాలను నిలబెట్టడము, సమన్వయపరచడము, వాణిజ్య విద్యా సంస్థలను తనిఖీచేస్తూ వుండడము, వాణిజ్య విద్యాతరగతుల నిర్వహణనూ పరీక్షాఫలితాలనూ సమీక్షిస్తూ వుండాలి. గ్రాంటులు ఇవ్వడము-ఇవి అమండలి విధులు. అమండలికి నిర్వాహక సంఘాలూ, ప్రాంతీయ సంఘాలు కూడా వుంటాయి.

ప్రభుత్వ సహాయముతోనూ, వ్యాపార, పారిశ్రామిక రంగాల సహాయముతోనే భారతదేశములో వాణిజ్య విద్యావిధానాన్ని గణనీయముగా అభివృద్ధి చేయ వీలవుతుందని యీ సంఘము పేర్కొన్నది. ఎక్కువ శిక్షణాలు ఇవ్వడము, మరింత ఉదారముగా స్కాలర్‌షిప్పులివ్వడం, భవన సౌకర్యాలూ, లైబ్రరీ సౌకర్యాలూ, తగినంతగా కల్పించడము- ఈవిధంగా విశ్వ విద్యాలయాలలో వాణిజ్య విద్యాభివృద్ధినిసాధించేందుకు తృతీయ ప్రణాళిక కాలములో కేంద్ర ముదాదాపు రు. 620 లక్షల గ్రాంటు ఇవ్వవలసి వుంటుందని ఈ సంఘము అభిప్రాయపడింది.

వాణిజ్య విద్యా విషయాలు బోధించే అధ్యాపకులకు అనుభవ శిక్షణ ఇచ్చేందుకు ఒక పథకాన్ని నిర్వహించాలని యీసంఘం సూచించింది.

సెకండరీ విద్యావిచారణ సంఘం సూచించినట్లు, వాణిజ్య విద్యా విషయాలను తొమ్మిదవ తరగతినుంచీగాక, 11వ తరగతినుంచి బోధించాలని యీ సంఘము సూచించింది.

బి. కాం. తరగతుల్లో ఇప్పుడు చాలా విషయాలు బోధించబడుతున్నాయనీ, అందువల్ల ఏ ఒక శాఖలోనూ ప్రత్యేక శిక్షణ పొందడము పట్టభద్రానంతర దశలోనే సాధ్యమవుతోందనీ యీ నివేదికలో పేర్కొనబడింది.

వాణిజ్య, పారిశ్రామిక రంగాలలోనూ, విద్యారంగములోనూ పని చేసేందుకు తగిన నిపుణులను తర్ఫీదు చేసేటట్లు ఎం. కాం. తరగతుల శిక్షణాంశాలని రూపొందించాలని అంతరగతి కాలపరిమితి రెండేళ్ళు వుండాలనీ యీ సంఘము సిఫార్సు చేసింది. వాణిజ్య విద్యలో పట్టభద్రులై, మూడేళ్ళ ఉద్యోగానుభవంగలవారు ఎం. కాం. పరీక్షకు చదివేందుకు వీలుగా, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రాలలో సాయంసమయాలలో శిక్షణ సౌకర్యాలు కల్పించాలనీ, అట్టి సాయం శిక్షణ తరగతుల కాలపరిమితి మూడేళ్ళు వుండాలనీకూడా యీసంఘము సిఫార్సు చేసింది.

ఈ సంఘము అధ్యక్షులు డాక్టరు వి. కె. ఆర్. వి. రావుకు తోడు, ఈ సంఘములో ఇతర సభ్యుల పేర్లివి:- డాక్టరు పి.ఎస్. లోకనాథన్, ప్రొఫెసర్ బి. ఎన్. దాస్‌గుప్తా, డాక్టరు ఎస్. కె. జాను, ప్రొఫెసరు పి. డి. ఎస్. ముదలియార్, శ్రీ జగదీశ ప్రసాద్, శ్రీ సి.ఎస్. త్యాగీ, (హైదరాబాదు) శ్రీ ఎస్. పంచేర్ అలీ, శ్రీ కె. టి. మర్చంటు, డాక్టరు పి. జె. ఫిలిప్, డాక్టరు ఎ. ఎస్. అగర్వాలా, శ్రీ ఎస్. వి. ఘటాలియా, ప్రొఫెసర్ ఎం. ఇ. టన్నన్, ప్రొఫెసర్ నార్మన్ సింహాట్, ప్రొఫెసర్ డి. ఆండర్సన్, ప్రొఫెసరు ఎ. దాస్‌గుప్తా (సభ్యుడూ-కార్యదర్శి).

పులివెందలలో ఉద్యోగ సమాచార కేంద్రం

స్థాపనకు కృషి

హైద్రాబాద్, జూలై 6

పులివెందల సమితి సమాచార కేంద్రంలో, యీ ప్రాంతానికి గల ఖనిజ ప్రాముఖ్యత దృష్ట్యా ఉద్యోగ సమాచార కార్యాలయ శాఖ స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పసుపు పంట యొక్క వివిధ దశలను తెలిపే చలన చిత్రం కనగుడూరు గ్రామ సమీపంలో గల జల్లేళ్లలోనూ, కడప మండి బజారులోను ప్రదర్శించబడినది. భారత ప్రభుత్వ ఫిల్మ్స్ డివిజను యూనిటు వారు ప్రదర్శనలు నిర్వహించారు.

పునర్విభజించిన కడప జిల్లాయూనిటులో గత మార్చి నెలలో సమాచార పౌరసంబంధముల శాఖవారు 50 డైర్రి బ్యాటరీ సెట్టులనూ, విద్యుచ్ఛక్తితో నడిచే 4 సెట్టులను సరఫరా చేశారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు తాలూకాలలోని గ్రామ పంచాయతీలకు వాటుగు డైర్రి బ్యాటరీ సెట్టులు కూడా యీ మాసంలో సరఫరా చేయబడినాయి.

శిక్షణ శిబిరం: బొనమలడ గ్రామంలో గత మే 18వ తేదీన గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం జరిగింది. శిబిర ప్రారంభోత్సవానికి శ్రీ కె. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఆ సందర్భంలో జిల్లా పౌర సంబంధముల శాఖ అధికారి ప్రసంగిస్తూ జిల్లాకు విస్తరణాధికారులు తదితర అధికార్ల వల్ల పూర్తిగా సహాయం తీసుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాయచోటి తహసీల్దారు, బి. డి. ఒ. విస్తరణాధికార్లు మున్నగు వారు ప్రసంగించారు. సమాజాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన చలన చిత్రాలను యీ సందర్భంలో ప్రదర్శించారు.

ట్రాన్స్‌మిటర్ స్థాపన: కడప సమీపంలో కొప్పర్తి వద్ద మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పడానికి అక్కడ అవసరమైన పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో అక్కడికి ఇంజనీర్ల బృందం వచ్చింది.

ప్రొద్దుటూరులో గిడ్డంగి: కడపజిల్లా జడ్జి శ్రీ బి. రామమోహన రావు ప్రొద్దుటూరులో గిడ్డంగికి ప్రారంభోత్సవం చేశారు. ఇది యీ జిల్లాలో తెరిచిన రెండవ గిడ్డంగి.

ప్రకృతి చికిత్సాలయం: చెంబుమియపేటలో జిల్లా కలెక్టరు ప్రకృతి చికిత్సాలయాన్ని అనేక మంది అధికార, అనధికార ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. హోబిరహ్మతుల్లా, శ్రీ పి. రమణారెడ్డి మొదలైన కొందరు స్థానిక దాతలు దీనిని నిర్వహిస్తున్నారు.

హత్యానేరానికి జన్మఖయిదు విధింపు

హైద్రాబాదు, జులై 12

గోషామహల్ లోని ఎస్. ఇ. ఐ హాస్పిటల్‌లోని ఉద్యోగి గులామ్ సామ్‌దానికి హైద్రాబాద్ అడిషనల్ సెషన్స్‌జడ్జి బి. భాస్కరరాజు జన్మఖయిదు విధించారు. గత మార్చి 6వ తేదిన ఈతను అదే హాస్పిటల్‌కు చెందిన మహ్మద్ గౌస్‌ను హత్యచేసినటుల నిరూపిత మయినది.

ప్రాసిక్యూషన్ పక్షాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. హనుమంతరావు నాయుడు నిందితునిపక్షాన అడ్వొకేట్ షరీఫ్ మహ్మద్ వాదించారు.

కలరావల్ల పందమంది మృతి

పాట్నా, జులై 6

గత మాసంలో పాట్నా జిల్లా ఇస్లామ్‌పూర్ తానాగ్రామాలలో కలరావ్యాధివల్ల పందమంది చనిపోయారు.

మహబూబ్ నగరం జిల్లాలో వైద్య సౌకర్యాలు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలు, సిబ్బంది సంఖ్య హెచ్చింపు

మహబూబ్‌నగరం, జులై 6

ఇరవై తొమ్మిది మందికి పడక సౌకర్యాలతో మహబూబ్‌నగరంలో నున్న హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో నైతేనేమి, జిల్లా లోని వివిధ తాలూకా కేంద్రాలలోనూ, ఇతర ముఖ్యపట్టణాలలోను వున్న 18 ఆసుపత్రులలోనైతేనేమి వైద్యోపకరణములకు కొరత వుండేది. హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో కూడా రోగ నిర్ధారణ చేయడానికి ఎక్స్‌రే లేబొరేటరీ మొదలైన సౌకర్యాలు లేవు. చెవి, ముక్కు, గొంతు, కండ్లు, దంత వ్యాధులకూ, కుష్ఠు మొదలయిన చర్మ వ్యాధులకూ, సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్సకు కూడా యీ ఆసుపత్రిలో వసతులు లేవు కాబట్టి ఇట్టి జబ్బుల చికిత్సకొరకు ఇక్కడి వారు, హైదరాబాదు నగరానికి వెళ్ళవలసి వచ్చేది. ఈజిల్లాలో అన్ని ఆసుపత్రుల లోనివి కలిపి మొత్తము 204 మందికి మాత్రమే పడక సౌకర్యము ఉంది అంటే ఇక్కడి జనాభాలో వెయ్యికి 0.10 మందికి మాత్రమే యీ వసతి లభిస్తుందన్న మాట. రాష్ట్రములోని ఇతర ప్రాంతాలతో పోల్చి చూచినప్పుడు ఇది చాలా తక్కువ.

ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం, ఆరోగ్య, వైద్య శాఖల విభజనానంతరము అన్ని విషయాలలోనూ శీఘ్రాభివృద్ధి జరిగింది. ఆసుపత్రులలో పడకల సంఖ్య పెంచారు. దానితో ఆసుపత్రుల సిబ్బంది సంఖ్య, బడ్జెటు, వసతులు పెరిగాయి. ఫలితముగా రోగపీడితులకు ఇతోధిక వైద్య సౌకర్యాలు సమకూరాయి.

తృతీయ ప్రణాళికా కాలములో తెరువబడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయడానికి 80 మందికి మంత్రిసానితనములో శిక్షణఇచ్చే పథకము మంజూరయినది.

1957-58 వ సంవత్సరములో మంజూరయిన కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రాలు కొడంగల్, నారాయణపేటలలో పనిచేస్తున్నాయి. వీటిలో ఒక్కొక్కదానికి ఆరు చిన్న కేంద్రాలు అనుబంధంగా ఉన్నాయి. ఇవి చికిత్స, సర్వే పనులు జరుపుతున్నాయి. వీటి బడ్జెటు రు. 59,140. నారాయణపేటలో ఒక కుష్ఠు రోగుల కాలనీ కూడా ఉంది. ఇక్కడ 50 మంది రోగులకు పడక సౌకర్యము ఉంది. రు. 21,600 ల వ్యయముతో దీనిని ప్రభుత్వము నడుపుతున్నది. నారాయణపేట ప్రాంతములో బోదవ్యాధి పరిస్థితిని తెలుసుకునే నిమిత్తము బోదవ్యాధి సర్వేయూనిటును తెరవడానికి ప్రభుత్వము మంజూరి ఇచ్చింది.

వ్యాధిగ్రస్థుల చికిత్సకు పడకల సంఖ్య 1956 నుంచి ఇప్పటికి మూడింతలు హెచ్చించబడినది. హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో పడకలను 250 లకూ, తాలూకా ఆసుపత్రిలలో 50లకు పెంచారు. వీటిలో ఒక లేడీ డాక్టరుతో సహా మొత్తము ముగ్గురు డాక్టర్లు కూడా పనిచేస్తున్నారు. ఈ విధముగా ప్రజలకు చక్కగా వైద్య సదుపాయాలు కల్పించబడుతున్నాయి. పాఠశాలల పిల్లలను పరీక్షచేసి వారి ఆరోగ్య విషయములో శ్రద్ధ వహించే నిమిత్తము మహబూబ్ నగరముకు పాఠశాల ఆరోగ్య యూనిటు ఒకటి యిప్పుడు మంజూరయినది.

నారాయణపేట ఆసుపత్రిలో 12 పడక సౌకర్యాలతో 1956వ సంవత్సరములో ప్రసూతి శాల తెరిచారు.

సదా పత్రికల్లో ప్రశంస

లభిస్తుందనే భావం తనకులేదని శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైద్రాబాద్, జులై 6

ప్రజాస్వామ్యంలో పత్రికల బాధ్యత చాలా గొప్పదని నిన్న కరీంనగరం పర్యటనకు బయలుదేరుముందు విలేఖరులతో మాట్లాడుచు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తననుగూర్చి అపుడపుడు పత్రికల్లో ప్రచురితమైన కార్టూన్ చిత్రాలను గూర్చి మాట్లాడుచు పత్రికలు తన నెప్పుడూ ప్రశంసిస్తూనే యుంటాయని అనుకోనుటలేదని, ప్రభుత్వాన్ని ప్రజలను సక్రమమార్గాలపై నడిపించు బాధ్యత పత్రికలపై యుందని పత్రికల్లో యెవరైనా వ్యతిరేకంగా విమర్శిస్తే బాధపడకూడదని, సదాపత్రికలు ప్రశంసిస్తూనే యుంటాయని ఆశించుటకు వీలులేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కరీంనగరు పర్యటనానంతరం శ్రీ సంజీవరెడ్డి వరంగల్ పర్యటనకూడజరిపి జులై 8న ఢిల్లీ చేరుకుంటారు.

40 పాఠశాలల అప్‌గ్రేడు

హైదరాబాదు, జులై 6

వర్తమాన సంవత్సరములో మహబూబ్‌నగరము జిల్లా పరిషత్తు 40 పాఠశాలలను పైగ్రేడుకు పెంచింది. 25 పాఠశాలలలో కొత్త తరగతులు తెరిచారు. ఇప్పుడు జిల్లా పరిషత్తు నిర్వహణలో మొత్తము 142 సెకండరీ పాఠశాలలున్నాయి.

వ్యవసాయాభివృద్ధి పనులు

ఆయిల్ ఇంజన్ల సరఫరాకు 1960-61 వ సంవత్సరములో రు. 80,000 ల మొత్తము కేటాయించబడినది. దానిలో రు.59175-60 నయాపైసలు ఖర్చు చేశారు.

విత్తనాల స్టోర్ల నిర్మాణానికి రు. 26,806-55 నయాపైసలు ఖర్చు అయింది. 23 విత్తనాల కేంద్రాలను నిర్మించి పంచాయతీ సమితులకు అప్పగించారు.

కాంగ్రెస్ మాని ఫెస్టో

సెప్టెంబర్‌లో సిద్ధం కాగలదని శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైద్రాబాద్ జూలై 6

కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోను సెప్టెంబర్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిద్ధంచేస్తుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డినిన్న ఇచటవిలేఖరులతో చెప్పారు.

మానిఫెస్టో ఉపసంఘం త్వరలో సమావేశమయి ముసాయిదాను సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అట్టి ముసాయిదాను ఎ. ఐ. సి. సి. అక్టోబర్‌లో పరిశీలిస్తుందట.

కేరళ, ఒరిస్సా రాష్ట్రాలలో గత ఎన్నికలకన్నా అధిక సంఖ్యాకులు కాంగ్రెసు టిక్కెట్లపై పార్లమెంటుకు యెన్నికకాగలరనే ఆశాభావాన్ని శ్రీ సంజీవరెడ్డి వ్యక్తపరిచారు. రాష్ట్ర శాసన సభలకు కూడ కాంగ్రెసు అభ్యర్థులే అధికసంఖ్యలో ఎన్నుకోబడతారని ఆయన ధీమా చెప్పారు. కాంగ్రెసు అభ్యర్థులు అధిక సంఖ్యలో నెగ్గుతారనే నమ్మకం యీ మధ్య ఆయన వివిధ రాష్ట్రాలలో జరిపిన పర్యటనవల్ల దృఢతరమయిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పదేండ్లు అధికారంలో నున్నవారికే శ్రీ సంజీవరెడ్డి సూత్రం వర్తింపు

కాంగ్రెసువాదులు 10 సంవత్సరాలకన్నా యెక్కువ శాసనసభ్యులుగా నుండరాదని తాను చెప్పుడూ సూచించలేదని శ్రీసంజీవరెడ్డి ఇచట అన్నారు. తన సూచన అధికారములోనున్న కాంగ్రెసువారికి మాత్రమేనని, 10 సంవత్సరాలు అధికారములోనున్న కాంగ్రెసు వారులు తమ సేవలను సంస్థాగత విషయాలకు లభింపజేయాలని సూచించానని, అయితే యీ విషయంలో ఒక్కరికి మాత్రం మినహాయింపు యుంటుందని శీయనఅన్నారు. ఈ ఒక్కరు ప్రధాని శ్రీ నెహ్రూయే కాని ఆయనపేరును మాత్రం శ్రీ సంజీవరెడ్డి పేర్కొలేదు.

తోగర్‌పల్లిలో మధ్యాహ్న భోజన సౌకర్యం

గోదాము కమిటీచే 2 పల్లాల ధాన్యం విరాళం

హైద్రాబాద్, జులై 6

సదాశివపేట పంచాయత్ సమితి బ్లాక్ తోగర్‌పల్లి గ్రామానికి చెందిన ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జులై 4న ప్రాథమిక విద్యావారోత్సవాన్ని పురస్కరించుకొని ఊరేగింపు జరిపారు. గ్రామంలో ఒక మధ్యాహ్న భోజనవసతి కేంద్రంకూడ స్థాపింపబడినది. ఇంతవరకు పాఠశాలలో చేరుటకు అర్హులైన పిల్లల్లో దాదాపు 70 శాతం పాఠశాలలో సమోదయ్యారు. మధ్యాహ్న భోజనవసతికై తోగరపల్లి గోదాము కమిటీ 2 పల్లాల ధాన్యాన్ని విరాళ మిచ్చింది.

అంచనాల సంఘమువారు

యీనెల 17వ తేదీన సాయంత్రము 8గంటలకు హైదరాబాదు శాసనసభా భవనంలోని కమిటీగదిలో సమావేశమై, నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌ను గూర్చిన ముసాయిదా నివేదికను పరిశీలిస్తారు.

ఉస్మానియా ఎల్ ఎల్. ఎమ్. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జులై 6

1961 ఏప్రిల్‌లో జరిగిన

హైదరాబాద్ పీలుపు

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సివన్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైదరాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-30గం॥) 11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥

తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591) పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

సెంట్రల్ రైల్వే

న్యూఢిల్లీ-మద్రాసుల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ల నడుపుట

ప్రయాణికుల రద్దీని తగ్గించుటకుగాను న్యూఢిల్లీ నుండి మద్రాసు మరియు మద్రాసు నుండి న్యూఢిల్లీకి 1961 జూలై మొదటి వారములో న్యూఢిల్లీ-మద్రాసు సెంట్రల్ మధ్యన ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బండ్లు నడుపబడుచున్నవి. ఒక ప్రత్యేక రైలు న్యూఢిల్లీ నుండి మద్రాసుకు 9-7-1961 న ఢిల్లీలో బయలుదేరును. రెండు ప్రత్యేక రైళ్ళు ఢిల్లీ వెళ్ళుటకు మద్రాసు సెంట్రల్‌లో 1961 జూలై 6, 13 తేదీలలో బయలుదేరును.

ఈ ప్రత్యేక రైళ్ళకు డైనింగ్ కార్ ఏర్పాట్లు గలిగి మద్రాసు-ఢిల్లీల మధ్య ఏర్ కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్ వేళ్ళలలో నడుపబడును. దక్షిణమునకు వెళ్ళు రైళ్ళు న్యూఢిల్లీలో 17-0 గం॥ బయలుదేరి 3 వ రోజు ఉ॥ 10-0 గం॥ మద్రాసు సెంట్రల్‌కు చేరును. ఉత్తరపు వైపు వెళ్ళు రైళ్ళు మద్రాసు సెంట్రల్ లో 16 గం॥ బయలుదేరి 3 వ రోజు ఉ॥ 10-30కి న్యూఢిల్లీ కి చేరును.

ప్రస్తుతము అమలులో ఉన్న నిబంధనల ప్రకారము మొదటి తరగతిలో 80 బర్తులు 3 వ తరగతి స్లీపర్ కోచ్ లో 150 బర్తులు రిజర్వు స్థలము లభించును.

3 వ తరగతిలో రిజర్వు చేయబడని స్థలము కొంత పరిమితి వరకు లభించును.

ఈ రైళ్ళలో ప్రయాణమునకు, మెయిల్ ఎక్స్‌ప్రెస్ చార్జీల రేట్లు వుండును.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శనివారం, జులై 8

ఉ॥ 4 పి॥ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల అరగంట, 12-10 ఉర్దూలో ఉన్నత పాఠశాలలకు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 లలిత సంగీత్, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 శాస్త్రీయ సంగీత్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 నయా కహానీ (ఉర్దూ), 7-30 వార్తాసంగము (విజయవాడ నుండి రిలే), 7-40 హిందీ కే ప్రసిద్ధ పత్రికాలు, 7-50 విరామసంగీతం, 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 8-00 ఆంగ్లంలో ప్రసంగము, 8-15 ఎల్. రాయన్న: క్లారినెట్, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రసంగము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీతకార్యక్రమము రాధికా మోహన్ మైత్ర: సరోద్ (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసారసమాప్తి.

42.02 మీ [7140 కిలోసైకిళ్ళు]

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 సితార్ వాద్యము, 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 (4990 కిలోసైకిళ్ళు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాదుఎవలె, 7-45 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 నామకరణం నాటిక రచన: ఎమ్. వెంకట కృష్ణ శర్మ, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 పాఠాల మునిరత్నం: వయొలిన్, 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికులకార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 వనితావాణి, 1-30 టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లలకార్యక్రమము, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రవీంద్రుని రచనలలోని తాత్విక చింతన ప్రసంగము- కందుకూరి రామభద్రరావు, 7-40 ఫిల్ము సంగీతం, 8-00 పాఠాల మునిరత్నం: వయొలిన్, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 ఆర్. బాలసరస్వతి దేవి. 9-00 ఆం-వా, 9-15 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఈగలూ, వ్యాధులూ

తెగుళ్ళను పుట్టించే మహామారి అని ఈగలకు అనాదిగా పేరు. మురుగు ఎక్కడ ఉంటే అవి అక్కడ వర్ధిల్లుతవి. వాటికి ఒక దేశమూ, ఒక శీతోష్ణస్థితి అంటూ లేదు. అన్ని దేశాలలోనూ అన్ని శీతోష్ణస్థితులలోనూ అవి ఉండగలవు. పడిపడి తే అది తిని అవి జీవిస్తాయి. నిజానికి మనిషితినేవన్నీ అవి తింటాయి. ఇంకా మనం ముట్టుకోకుండానే మనకోసం వడ్డించిన ఆహారాన్ని అవి రుచిచూస్తాయి. మనము తిని పారేసిన ఆహారపదార్థాలతో అవి కడుపునింపుకొని తమజాతిని వృద్ధిచేసుకుంటాయి

ఈగలు ముసురుతూఉంటే మనకు చాలా చికాకుగా ఉంటుంది. చికాకే కాదు, అవి మనుష్యులకూ, పశువులూ, గుర్రాలూ మొదలయినమచ్చిక జంతువులకూ వ్యాధులను కలిగిస్తాయి స్పానిష్-అమెరికన్ యుద్ధంలో అమెరికన్ సైన్యాలకు టైఫాయిడ్‌జ్వరం తగలడానికి ఈగలే కారణమని 1899 లోనే రీడ్, వాఘన్, షేక్స్‌పియర్ వ్రాశారు. ఫిక్కర్ (1903). గ్రాహం స్మిత్ (1910) అనే శాస్త్రజ్ఞులు ఈగలు టైఫాయిడ్ జ్వర క్రిమి హానికాలని నిరూపించారు. ఈ గల ప్రేగులలో టైఫాయిడ్ జ్వరక్రిములు ఒక వారం రోజులవరకూ జీవించి ఉంటాయనీ అప్పుడు అవి ఏ ఆహార పదార్థముపై వాలినా వాటిని భుజించిన వారికి టైఫాయిడ్‌రోగం వస్తుందని ఇప్పుడు నిర్ధారణగా తేలింది.

ఆ తరువాత జరిగిన శాస్త్ర పరిశోధనలనుబట్టి ఈగలవలన టైఫాయిడ్ జ్వరమే గాక రక్తగ్రహణి, విరేచనాలు, కలరా, ట్రాకోమా (కంటి రెప్పలలో లోపలిపొరపై పొక్కులు రావడం) మొదలయినవ్యాధులు వస్తాయని తేలింది. ఈగలు బాగా ముసిరే ప్రాంతాలలో సైనిక శిబిరాలు ఏర్పాటు చేసుకోవడం వల్లనే సైనికులు రక్తగ్రహణి, విరేచనాలు — వీటికి లోనవుతున్నారు. సమశీతోష్ణ మండలములో గానివ్వండి, ఉష్ణ మండలంలో గానివ్వండి ఈగలు బాగా ముసిరే కాలంలో నేజనానికి రక్తగ్రహణివస్తుందన్న విషయం గమనార్హం. రక్తగ్రహణి, కలరా వ్యాధులను కలిగించే క్రిములు ఈగల ప్రేగులలో అప్పుడప్పుడు ఉన్నప్పటికీ అవి అక్కడ టైఫాయిడ్ జ్వరక్రిములవలె ఎక్కువకాలం జీవించవు. పై రెండువ్యాధులక్రిములూ ఈగల పాదాలలోనే ఉంటాయి. అందువలన అవి ఎక్కడ వాలితే అక్కడ యీరెండు వ్యాధులూ వ్యాపిస్తాయి.

అంతే కాదు - నులిపురుగులూ, మెలికపురుగులు పడడం, క్షయవ్యాధి — ఇవి కూడా ఈగలద్వారానే రావడానికి అవకాశం ఉంది. క్షయవ్యాధి క్రిములను తిన్న ఈగ పెంటలో ఆ క్రిములు సజీవంగా ఉంటాయనీ, అవి అలాగే రెండువారాలవరకు సజీవముగా ఉంటాయనీ వైద్యపరిశోధనలు నిరూపించాయి.

ఈగలవలన మానవాళికి కలుగు నష్టాన్ని విరేచనాలు, రక్తగ్రహణి — ఈ రోగాల ప్రాబల్యాన్ని బట్టి తెలుసుకోవచ్చును. 1950-58 సంవత్సరాలమధ్య విరేచనాలు, రక్తగ్రహణి కారణంగా భారతదేశంలో ప్రతి పదివేల మందిలోనూ ఐదుగురు మరణించారు. అలాగే ఆదేకాలంలో కలరావలన ప్రతి పదివేల జనాభాలోనూ ఒకరుచొప్పున మృత్యువువాతపడ్డారు.

దేశంలో పారిశుద్ధ్య రక్షణ లోపభూయిష్టంగా ఉండడమే ఈవ్యాధుల వ్యాప్తికి కారణం. అందువలన పారిశుద్ధ్య కార్యక్రమాలను అమలు జరిపి ఈగలవ్యాప్తిని నిరోధించాలి. ఈగలు వ్యాధి కారకాలు అన్న విషయాన్ని గురించి ప్రజలలో ప్రచారంచేయాలి. అప్పుడే జాతిఆరోగ్యం, మహాభాగ్యమూను.

-:డా॥ ఎస్.ఎం. భట్టాచార్జి

సైకిల్, టైంపీస్ దొంగిలించినందుకు రెండేండ్ల కఠినశిక్ష

హైదరాబాదు, జులై 6

మాజీ నేరస్థుడు శంకర్ సింగ్‌కు 2 ఏండ్ల 6 మాసాల కఠిన శిక్షను విధిస్తూ 7 వ నగర మెజిస్ట్రేటు శ్రీ జమాలద్దీన్ నిన్న తీర్పునిచ్చాడు. ఈశిక్ష రెండు నేరాలకు విధించబడింది

మొదట కేసులో శంకర్ మహాబూబ్ అను మరొకనితో కూడి గత మే 9 న గంగాదేవి బావులి ప్రాంతములో ఒక యింట్లో ప్రవేశించి ఒక సైకిల్‌ను, ఒక టైంపీస్‌ను దొంగిలించాడు. మహాబూబ్ నేరాన్ని మొదటే ఒప్పుకున్నందున 4 మాసాల శిక్షవిధింపబడింది. శంకర్ నేరాన్ని ఒప్పుకోలేదు. అతడు నేరముచేసినట్లు పోలీస్ ఋజువుపరచినందున రెండు సంవత్సరాల కఠినశిక్ష విధింపబడింది.

మరో దొంగతనం సందర్భంగా శంకర్‌కు 6 మాసాల కఠినశిక్ష విధించబడింది. రెండు కేసులలో దొంగిలించబడిన వూర్తి ఆస్తి పోలీస్ స్వాధీనపరచుకున్నది.

ఆంధ్ర విశ్వసాహితీ పౌర సంబంధ సంఘం

16 గురు సభ్యులతో ఏర్పాటు

హైదరాబాదు, జులై 6

ఆంధ్ర విశ్వసాహితీ సంస్థ అభివృద్ధికి, తెలుగుభాషను భారతదేశము లోను విదేశాలలోను వ్యాప్తి చెందించుటకు ఒక పౌర సంబంధ సంఘాన్ని సాహితీ సంస్థ అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు ఏర్పాటుచేశారు. ఈ సంఘంలో శ్రీయుతులు కోకరాఘవరావు, వి. ఎస్. హరి, ఎం. రఘురామరావు, ప్రతాప్‌సింగ్ (హైదరాబాదు), భీంసేన్ నిర్మల్ (వరంగల్), జి. లింగయ్య (విజయవాడ), ఎం. ఎస్. రావు (మద్రాసు), గోపాల్ చంద్ మిశ్రా (కటక్, ఒరిస్సా), కృష్ణదేవదన్ జట్లే (బరోడాజిల్లా), సి. నాగరాజరావు (బెంగ్లూర్), మాధవ్ సింగ్ దీవన్ (ఢిల్లీ), ముక్కామల వెంకటేశ్వర్ రావు (కలకత్తా), ఎం.పి. బాలకృష్ణనాయర్ (క్విలాన్), పి.కె. మడి (కొట్టాయం), నార్మన్ బార్టులెట్ (ఆస్ట్రేలియా), కుమారి ఎడ్డా మాంటెగని (స్విట్జర్‌లాండు) సభ్యులుగానున్నారు. ముందు ముందు మరికొందరు విదేశీయులను కూడ యీ సంఘములో చేర్చుకుంటారట.

ఇల్లెందకంట గంగపుత్ర సంఘం

హైదరాబాద్, జులై 6

గంగపుత్ర సంఘం ఇల్లెందకుంట తా॥ హుజూరాబాద్, జిల్లా కరీంనగరము సభ్యులు జులై 2 వ తేదీన శ్రీ బి. కనకయ్య అధ్వర్యమున సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆవివరాలు ఇవి:

అధ్యక్షులు గబ్బెటి రాజమల్లు, ఉపాధ్యక్షులు బంగారి విజ్జగిరి, కార్యదర్శి బంగారి వెంకటస్వామి, సహాయ కార్యదర్శి జి ఆర్.ఆర్. స్వామి, కోశాధికారి బంగారిమల్లయ్య మరియు శ్రీయుతులు బి.ఎం.సాయన్న: గబ్బెటి పోశాలు, బంగారి సాయిలు, బంగారి విజ్జయ్య, బి. ఆర్. బోసు, గబ్బెటి మల్లయ్య కార్యవర్గ సభ్యులుగాఎన్నుకొనబడినారు.

వరంగల్ జిల్లాలో సహకార సంఘాల స్థాపన

వరంగల్, జులై 6

వరంగల్ జిల్లాలో ప్రస్తుతం వివిధ రకాల సహకార సంస్థలు 1,091 వున్నాయి. ప్రణాళికా కాలంలో అన్ని రంగాలలో కూడా సహకార విధానం విస్తరించింది. రెండవ ప్రణాళికా కాలంలో 169 వ్యవసాయ పరపతి సంఘాలు, ఇతరరకాల సంఘాలు 195 స్థాపించబడి, రిజిస్టరు చేయబడినాయి.

ఈనాడు వరంగల్ జిల్లాలో 448 వ్యవసాయ పరపతి సంఘాలు వున్నాయి. వీటిసభ్యులసంఖ్య 17,041 ఇవిగాక 9 భారీసంఘాలు, 7 గ్రామీణ బ్యాంకులుకూడా ఇక్కడవున్నాయి. ఇవి 543 గ్రామాల ప్రజలకు పరపతి సౌకర్యం కలిగిస్తున్నవి.

విద్య:- 1961వ సంవత్సరపు ప్రాథమిక విద్యా చట్టంద్వారా, 6- 7 సంవత్సరాల మధ్యవయస్కులయిన పిల్లలందరినీ పాఠశాలలలో చేర్పించడంలో మంచిఫలితం సాధించడానికి గత నెల 17వ తేదీనుంచి 23వ తేదీ వరకు జిల్లా అంతటా ప్రాథమిక విద్యా వారోత్సవాలు జరుపబడినాయి. ఈ విషయములో సాధించిన ఫలితం ఆశాజనకముగా వుంది.

1960-61వ సంవత్సరములో యీ జిల్లాకు రియాయతీ స్కాలర్‌షిప్పుల క్రింద రు. 21,000లు కేటాయించబడినవి. ఈ సౌకర్యం తిరిగి లభింపజేయబడినవారికి దీనిలో రు.10,930ల మొత్తాన్ని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి మంజూరు చేశారు. పోతే రు. 10,060ల మొత్తం కొత్త వారికి స్కాలర్ షిప్పుల క్రింద మంజూరు చేయబడినది. ఈ పథకంవల్ల 345మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు.

రాజకీయ బాధితుల పిల్లలకు తిరిగి స్కాలర్ షిప్పులు యివ్వడానికి రు. 65,60ల మొత్తం వీటిని కొత్తగా ఇవ్వడానికి రు. 480 60ల మొత్తము మంజూరు చేశారు. యీ సౌకర్యము 51 మంది విద్యార్థులు పొందుతున్నారు.

పౌర సంబంధాలు: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నున్న జిల్లా సమాచార కేంద్రంకాక మొత్తం 11 బ్లాకు సమాచార కేంద్రాలు యీ జిల్లాలో వున్నాయి. జిల్లా సమాచార కేంద్రానికి ఇప్పటికి సుమారు 32561 మంది వచ్చారు. 17 దినపత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికలు యిక్కడికి వస్తున్నాయి. ఇవిగాక ప్రణాళికా ప్రచారానికి సంబంధించిన సుమారు 3 వందలు పుస్తకాలు యీ కేంద్రంలో వున్నాయి.

ఈ పైలట్ కేంద్రాన్ని జిల్లాసమాచార కేంద్రంగా మార్చడానికి ఇటీవలనే ప్రభుత్వం నిశ్చయించింది.

ఇప్పటివరకు సుమారు 10,425 పుస్తకాలు, 2501 కరపత్రాలు 4,178 పోస్టర్లు, 273 సమాచార పత్రాలు, 332 ప్రభుత్వ పత్రికలు, 265 హాండ్ బిల్లులు, 2358 మెట్రిక్ తూనికలు, కొలమానముల పట్టికలను వివిధ బ్లాకు సమాచార కేంద్రాలకూ, గ్రామ పంచాయతీలకు, గ్రంథాలయాలకూ, పఠనాలయాలకు, విద్యా సంస్థలకు ఇంకా కొన్ని యితరసంస్థలకు పంపిణీ చేశారు. 11 మెట్రికు తూనికల సెట్టులను బ్లాకు సమాచార కేంద్రాలకు ప్రదర్శనార్థం సరఫరా చేశారు. ఫిల్ము ప్రదర్శనకు కావలసిన ఉపకరణములున్న సంస్థలకు అభివృద్ధి కార్యకలాపాలను ప్రచారం చేసే నిమిత్తము సుమారు 200 ఫిల్ముకాన్‌లు సరఫరా చేశారు.

భారత ప్రభుత్వ సబ్సిడీ పథకము క్రింద గ్రామీణప్రజలప్రయోజనార్థం సమాచార పౌర సంబంధముల శాఖ సాముదాయిక రేడియో సెట్టులను నెలకొల్పుతున్నది.

ఈశాఖ నెలకొల్పిన రేడియో సెట్టు సంఖ్య ద్వితీయ ప్రణాళికా రంభంలో 7 వుండగా ప్రణాళికాంతానికి వాటిసంఖ్య 241కు పెరిగింది. తృతీయ ప్రణాళికా కాలములో ఈ జిల్లాలో 170 సెట్టులు నెలకొల్పడానికి తలపెట్టబడినది.

1960వ సంవత్సరంలో వరంగల్‌లో ప్రాంతీయ యాత్రిక సమాచార కేంద్రాన్ని తెరిచారు. ఆదిలాబాదు, కరీంనగరం, మహబూబ్ నగరం, మెదక్, నల్గొండ, నిజామాబాదు జిల్లాలుకూడా దీనిక్రిందకి వస్తాయి. యాత్రికులకు వారిపర్యటనలో యీ కేంద్రం వారు సహాయపడుతారు.

...—

నవ్యసాహితీ సమితి శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయముల సంయుక్త అధ్వర్యములో శ్రీ పోతుకూచి సాంబశివరావుగారు తమ "ఎదురు ప్రశ్నలు" గ్రంథాన్ని శ్రీ మామిడిపూడి ఆనందంగార్కి సమర్పిస్తారు ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహిస్తారు. డా॥ దివాకర్ల వెంకటావధానిగారు ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమము ఆదివారం ది॥ 9 జులై 1961 సాయంత్రము ఆరు గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరుగుతుంది.

హలో మోటారిస్ట్స్!

మరల ఇప్పుడు మేము మీసర్వీసులోవున్నాము.

అన్ని విధములైన రిపేర్లకు, అప్‌టూడేట్ స్టిగ్రిపర్చు. బ్యాటరీ చార్జింగ్, పెయింటింగ్ మొదలగువాటికి మీ కారును, జీపులను ట్రక్కులను పంపించండి.

అదనపు చార్జీలేకుండా మిమ్ముల తృప్తి పరచెదము.

రిలయన్స్ ఆటోమోబైల్స్

ఫతేమైదాన్ : హైదరాబాద్- (ఆం. ప్ర.)

(K. P.) ఫోన్: 2761.

నేడే గొప్ప ప్రారంభం

డి. వి. ఎస్

పెండ్లి పీలుపు

ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ,

అమర్ టాకీస్-చిల్కలగూడ.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

24 వ సంయుక్త వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30.

11 వ వారం:

రమేష్ - నిజామాబాద్

10వ వారం: రీగల్ లాతూర్.

7 వవారం!

చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి నాందేడ్.

4 వ వారం!

సైదియా- బారంగాబాద్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

నేడే చూడండి!

"లైజుబావరా,"

"గూంజ్ ఉఠీ షహనాయ్"

చిత్రనిర్మాతలు మరొక మహత్తర చిత్రమును సమర్పించుచున్నారు.

శ్రీ ప్రకాశ్ పిక్చర్స్:

ప్యాసేపంచి

Pase Panchhi

AMEETA MEHMOOD AGHA

తా॥ మహమూద్, అమిత, ఆగా, డేవిడ్.

3 వ సంయుక్త వారము

ప్రభాత్ హైదరాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు:

3-30, 6-30, 9-30 గం॥

ఇతర రోజులలో 6-30, 9-30.

మీ బట్టలను చూచి గర్వపడండి

వాటిని డెట్‌తో ఉతకండి

● డెట్‌తో ఉతికిన బట్టలు ప్రకాశవంతముగా మెరుస్తాయి.

● డెట్‌తో ఉతికిన అతి చెల్లగా నుండును.

● డెట్‌తో ఉతికినవన్నీ ఆధునిక పద్ధతి పై ఉదురబడిన బట్టలవలె కనుపించును.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

విజయవంతమైన 49 వ వారం!

భారతాధ్యక్షుని బహుమతి పొందిన ఉత్తమ హిందీ చిత్రం

నూతనముగా 3,000 అడుగుల వార్తా ఫిలిమ్ చూపబడుచున్నది.

"ఐ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైదరాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥

(Babar) —శైమినీ విడుదల.

ANDHRA MATRIC

Students who have studied upto 8th or 9th class and intend to take the Matriculation Examination of the Andhra University in March 1962 [as private candidates] are advised to join us at once. Regular classes for the Academic year 1961-62 have just commenced and are running in full swing. We provide for English, Telugu, Hindi and Urdu mediam.

Separate classes for girls with lady teachers are our speciality. Take five [5] easy subjects of your choice and pass Matriculation this year.

Join with confidence the most reliable and reputed institution of Andhra Pradesh.

PEOPLES TUTORIAL COLLEGE

Gunfoundry, Hyderabad.

6 వ సంయుక్త వారం

పురుషులు తరించెదరు; స్త్రీలు పూజించెదరు;

భక్తిప్రాధాన్యమైన చిత్రము!

తప్పక చూడండి!

పరమ పవిత్రుడైన ఒకభక్తుడు పాదజలాన్ని బగవంతుడే శిరమునదాల్చి ధన్యతజెందిన దివ్యగాథ...

శ్రీ కృష్ణ కుచేల

తా: కన్నాంబ, సి. యస్. ఆర్. రఘురామయ్య, ముక్కామల.

సాగర్ హైదరాబాద్. ఆటలు: 3-30, 6-00, 9-30 గం॥

అంబర్ సికింద్రాబాద్. ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥

మరియు రామా- వరంగల్.

—జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేడే 12-30 లకు గొప్ప ప్రారంభం



ఈ ఘోర హత్యకేసు విచారణ నేడే ప్రారంభం.
ఈ అసాధారణ న్యాయస్థాన గాథను తెలుసు కోడానికి మీరు హాజరు కాదలిస్తే అడ్వాన్స్‌గా సీటు మాత్రం బుక్ చేసు కోండి!
హత్యా సందర్భమున ఆర్గురు వ్యక్తులు నేరస్తులుగా నున్నారు వీరిలో నిజమైన హంతకుడు ఎవరు!
జవాబుకై వెంటనే చూడండి!

బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

కానూన్

* అశోక్‌కుమార్ * రాజేంద్రకుమార్ * నందా
* జీవన్ * మహమూద్ * నానాపాల్సీకర్

నిర్మాత, దర్శకత్వం: బి. ఆర్. ఛోప్రా.
సంగీతం: సలీల్ చౌదరి.

జంట నగరములలో ఒకే సారి బ్రహ్మాండమైన విడుదల

జమ్‌ఖండ్ (పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్) హైదరాబాద్
అజంతా సికింద్రాబాద్

రెండు థియేటర్లలో శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
సోమవారము నుండి 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
ఆటల వేళల్లో అడ్వాన్స్ బుకింగ్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

బొంబాయి నుండి దక్షిణ భారతమునకు రద్దీ తగ్గించుట కై సెంట్రల్ రైల్వే చేయు ఏర్పాట్లు

బొంబాయి నుండి దక్షిణ భారతమునకు ప్రయాణికుల రద్దీ తగ్గించుటకు సెంట్రల్ రైల్వేవారి బొంబాయి వి. టి. నుండి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ ల మధ్య ప్రత్యేక రైళ్ళను నడుపు ఏర్పాటు చేసియున్నారు. బొంబాయి వి. టి. నుండి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు 1961 జులై 10, 17, 24 తేదీలలో 3 ప్రత్యేక రైళ్ళు గలవు. ఇవి బొంబాయి వి. టి. లో ఉదయం 10-05 కు బయలుదేరి 3 వ రోజు ఉదయం 9-20కి కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు చేరును.

తిరుగు ప్రయాణములో ఇవి కొచ్చిన్ హార్బర్ నుండి బొంబాయికి 1961 జులై 5, 12, 19, 26 తేదీలలో కొచ్చిన్ హార్బర్ నుండి 19-05కు బయలుదేరి 3 వ రోజు 20-35 కు బొంబాయికి చేరును.

కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌కు యీ ప్రత్యేక రైళ్ళలో బొంబాయి నుండి, సికింద్రాబాద్, ఉలవకోట్, మెంగుళూర్‌కు ప్రతి దానిలో ఒక మొదటి తరగతి, ఒక 3 వ తరగతి కంపార్టుమెంటు మరియు పూనా నుండి కొచ్చిన్‌కు ఒక మూడవ తరగతి కంపార్టుమెంటు వసతి గలదు. రిజర్వు కాని స్థలము కొంత పరిమితిలో లభించును.

400 కిలోమీటర్లు అంతకు పైగా ప్రయాణములకు ప్రయాణము చేయు తేదీ మినహాయించి, పదిరోజులు ముందుగా సీట్లు, బర్త్‌లు రిజర్వు చేయించుకో వచ్చును.

ఈ ప్రత్యేక రైళ్ళలో ప్రయాణములకు మెయిల్, ఎక్స్‌ప్రెస్ చార్జీలు వుండును.

---

4 వ సంయుక్త వారం!

భారతీయ చలనచిత్ర రంగములో అత్యద్భుత అనుమానాస్పదముతో నిండి ప్రేక్షకుల తన్మయులజేయు చిత్రము.
చలనచిత్రరంగానికి ఉత్తమనటులు అశోక్‌కుమార్, షకీల నటించిన

వారంట్

(పరోక్షజనులకు మాత్రం)
సంగీతం: రోషన్.

లిబర్టీ- బషీర్‌బాగ్.
ప్రకాష్- మంగళ్‌హాట్.
ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
మరియు
గుల్జార్ - బారంగాబాద్
—అన్నపూర్ణ విడుదల.
(Nima)

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

1-8-1961 నుండి రెండు సంవత్సరములకు కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద సైకిల్ స్టాండ్ నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు రిజిష్టర్డు పోస్టు తిరుగు రసీదు ద్వారా డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ అడ్రసు వ్రాసి సీల్డు చేసి కవరు పైన "కాచిగూడ వద్ద సైకిల్ స్టాండ్ కంట్రాక్టుకు టెండరు" అని వ్రాసి అట్టిదానిని 14-7-61 లోపు అందునట్లు పంపవలెను.

పూర్తి వివరములకు స్టేషన్ మాస్టర్, కాచిగూడ, సెంట్రల్ రైల్వే లేక డివిజనల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌తో సంప్రదించండి.

---

9 వ సంయుక్త వారం!

సిందూర్ ఫిలిమ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

తా: బి. సరోజాదేవి.
ఉదయకుమార్, వీరప్ప, రాజగోపాల్.

జగత్ హైదరాబాద్ లాలగూడ
రామేశ్వరి రేపటినుండి జైహింద్ సూర్యాపేట్ త్వరలో రీగల్ ఖైరతాబాద్

—ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

విద్యార్థులు ఫీజులు చెల్లించకుండా పికెటింగ్?

హైదరాబాద్, జులై 6

కాలేజీల్లో కొత్తగా చేరేవారు 12వ తేదీలోగా ఫీజులు చెల్లించాలన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటనకు ప్రతిచర్యగా విద్యార్థి ఉన్నత కార్యాచరణ సమితి రేపటినుండి కాలేజీ గేట్లవద్ద పికెటింగ్ జరుపుతూ విద్యార్థులను ఫీజుల సమస్య తేలేవరకూ ఫీజులు చెల్లించకుండా ఉంచాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఫీజుల సమస్యపై నేడు న్యూసైన్స్ కాలేజి విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదని కూడా తెలుస్తున్నది.

విద్యార్థుల దృఢధాన్ని బలపరుస్తూ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ పి. రాధాకృష్ణరావు ఒక ప్రకటన చేశారు

ఇంపైన 4 వ సంయుక్త వారము!

బాట తెలియనివారూ, బాటలు కలియనివారూ జీవయాత్రలో బాటసారులై ప్రేమించుకుంటే కలిగేఫలితం చూడండి.

భరణీవారి

బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ
తా: భానుమతి, నాగేశ్వరరావు, జానకి.

కమల్ హైదరాబాద్
రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
శ్రీనివాస్— వరంగల్.
—నవయుగ.

---

8 వ సంయుక్త వారం!

జీవితగౌరవమునకై పోరాడిన వీరుని గాథాచిత్రం
మద్రాసు సినీ లేబరేటరీ సమర్పించు జూపిటర్స్:

కత్తిపట్టిన రైతు

తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం.

రీగల్ ఖైరతాబాద్. **రాహత్** ముషీరాబాద్ **రాజరాజేశ్వరి** వరంగల్. **సెలెక్ట్** బొల్లారం.

ఆటలు:- 2-30, 6-00 మరియు 9-30 గం.
Nima. —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
1956 కంపెనీల చట్టపు 412 సెక్షన్ ప్రకారం

ప్రకటన

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఆర్. విఠల్ రావు ఐ. ఎ. ఎస్. ను నియమించి, వారి వేతనములు నిర్ణయించుటకు కేంద్రప్రభుత్వ అనుమతి పొందుట 1956 కంపెనీల చట్టము 269 సెక్షన్ ప్రకారము కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు తయారు చేయబడుచున్నదని ఇందు మూలమున కంపెనీ సభ్యులకు తెలుపనైనది.

హైదరాబాద్. అం. ప్ర.
తేది: 5-7-1961

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(సం) ఎన్. కె. మూర్తి, కార్యదర్శి

నేడే చూడండి

వెలుగు నీడలు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి
రేలంగి, గిరిజ

నూర్ మహల్
(న్యూలైట్, సౌండ్‌తో)
అంబర్‌పేట.

ఆటలు: 2-30, 6-00, 9-30.

---

16 వ సంయుక్త వారం!

ఫిల్మ్ యుగ్స్:

ఆస్ కా పంచి

సంగీతం: శంకర్ జైకిషన్.
తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్‌మెహర, నజీర్ హుస్సేన్, లీలాచిట్నీస్, సుందర్. పామిందర్,

అశోక్- హైదరాబాద్.
మనోహర్- సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేడే గొప్ప విడుదల

అత్యద్భుత సాహసోపేత ఘట్టములు!
గేవాకలర్ లో సాయి, సుబ్బులక్ష్మి నృత్యములు ప్రత్యేకాకర్షణ
ఎస్, అండ్ పి. ఫిలిమ్స్:

ముసుగు వీరుడు

తారాగణం: రంజన్, సంధ్య, వీరప్ప, వింతగుఱ్ఱం, న్యూజిక్ శునకం.
దర్శకత్వం:— జంపన.

చిత్రా- సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-30, 9-30 గం॥
—వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publicatioo Lt at the Golkonda Printing Press, Hyderabad

---

నేడే విడుదల

-:తారాగణం:-
జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, వేంకటి.

దీపక్: హైద్రాబాద్.
మినర్వా సికింద్రాబాద్.
లక్ష్మి- వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

కె.పి.ఆర్టు ప్రొడక్షన్స్ వారి...

కన్యకోడుకు

దర్శకత్వం: కృష్ణారావు • నిర్మాతలు: K.ప్రభాకరం & M.S.బాబు

కథ: సదాశివబ్రహ్మం • మాటలు: రామచంద్ • సంగీతం: కోదండపాణి • కెమెరా: J.సత్యనారాయణ • ఆర్టు: అన్నామయ్య • మేకప్: భద్రయ్య

పూర్ణా రిలీజ్